بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V 26. 02. 2021 (Telugu)**

## ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రముఖ అనుచరులైన హజ్రత్ ఉస్మాన్ రజి గారి ప్రత్యేకతలు మరియు విశిష్టతలతో కూడిన విశ్వాస భరిత ఘట్టాల ప్రస్తావన.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 26. 02. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

హజ్రత్ ఉస్మాన్ రజి కాలములో జరిగిన యుద్ధాలు మరియు విజయాలను గూర్చి ప్రస్తావన కొనసాగుచుండెను.నేడు కూడ ఆ అంశాల ప్రస్తావనే కొనసాగుతుంది. అలీ బిన్ ముహమ్మద్ మదాయని ఇలా ఉల్లేఖించారు. తబ్రస్తాన్‌లో హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలంలో హిజ్రి 30వ సంవత్సరమున హజ్రత్ సయీద్ బిన్ ఆస్ రజియల్లాహు తాలా అన్‌హు నాయకత్వంలో ఒక యుద్ధం జరిగింది. అక్కడి కోటలను జయించారు. అదే విధముగా హిజ్రి 31వ సంవత్సరములో సవారియాను జయించడం జరిగింది.

అర్మానియా యుద్ధం హిజ్రి 31వ సంవత్సరములో జరిగింది. వఖ్ది కథనం మేరకు హిజ్రి 31 సంవత్సరంలో హబీబ్ బిన్ ముసల్మావహెరీ హస్తాలపై అర్మానియా విజయం లభించినది. అదే విధముగా హజ్రి 31వ సంవత్సరములోనే ఖరసాన్‌ను జయించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ ఖరాసాన్ వైపు బయలు దేరారు. అలా వారు అబ్రహాషహర్ తోస్, అబీ వర్ద్ మరియు నసాను జయించారు. అలా వారు సర్ ఖస్ వరకు చేరుకున్నారు. రోమ్ నగరం వైపు హజ్రి 32వ సంవత్సరము అడుగులు వేశారు. హజ్రి 32వ సంవత్సరములో అమీరే ముఆవియా రోమ్ నగరాలపై యుద్ధం ప్రారంభించారు. అలా వారు ఖస్తుంతనీయా ద్వారముల వరకు చేరుకున్నారు.

అబుల్ అషైబ్ సఅది తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు: అహనబ్ బిన్ ఖైస్ మరూరోజ్, తల్కాన్, ఫర్యాబ్, జోజజాన్ ప్రాంతపు సైనికులతో రాత్రి వేళ వరకు యుద్ధం చేశారు. చివరికి అల్లాహ్ తాలా శత్రువులకు పరాజయాన్ని కల్పించాడు. హిజ్రి 32వ సంవత్సరము లో బలఖ్‌ను జయించారు. అహనబ్ బిన్ ఖైస్ మరోరోజ్ నుండి బలఖ్ వైపు ప్రయాణం సాగించారు. అక్కడికి చేరుకొని బలఖ్ వారిని ముట్టడించారు. మరల హజ్రి 32వ సంవత్సరములోనే హరాత్ యుద్ధం జరిగింది. హజ్రత్ ఉస్మాన్ రజి ఖలీద్ బమిన్ అబ్దుల్లాహ్ బిన్ హన్ఫీ ని హరాత్ మరియు బాజ్‌ఘీస్ వైపు పంపించగా, వారు ఆ రెండు ప్రాంతాలను జయించారు.

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాపత్ కాలంలోనే ఉపఖండమైన భారత, పాకిస్తాన్ దేశాలలో కూడ ఇస్లాం సందేశం చేరుకున్నది. ఇమాం యూసుఫ్ కితాబుల్ ఖరాజ్‌లో ఇమాం జహరి ని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు: ఈజిప్ట్ మరియు సిరియా దేశాలు హజ్రత్ ఉమర్ ఖిలాఫత్ కాలంలోనే జయించబడ్డాయి. అదే విధముగా ఆఫ్రికా మరియు ఖరాసాన్, సింద్‌కు చెందిన కొన్ని ప్రాంతాలు కూడ హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హో కాలంలోనే జయించబడ్డాయి. ఉపఖండములో ఇస్లాం వ్యాప్తిని గూర్చి ఒక కథనము ఈ విధముగా గలదు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ ఖిలాఫత్ కాలంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ముఅమ్మార్‌కు ఒక సైన్యాన్ని అప్పగిస్తూ మక్రాన్ మరియు సింద్ ప్రాంతాల వైపు పంపించారు. మక్రాన్‌ను జయించు విషయంలో వారు చాలా ధైర్య సహాసాలను ప్రదర్శించారు. ఆ తరువాత ఈ నూతన జయించిన ప్రాంతాలకు వారినే నాయకులుగా నియమించారు. హజ్రత్ మజాషా బిన్ మస్‌వూద్ సల్మాను గూర్చి ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ ముజాషా నేటి అఫ్ఘానిస్తాన్‌కు చెందిన రాజధాని కాబుల్‌లో ఒక ముస్లిం సైన్యపు పటాలముతో ఇస్లాం వ్యతిరేకులతో జిహాద్ చేశారు.

హజ్రత్ మజాషా హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో నేటి పాకిస్తాన్‌కు చెందిన బులిచిస్తాన్ రాష్ట్రంలో ఇస్లాం వ్యతిరేక శత్రువులతో పోరాడుచున్నారు. అంతేగాకా ఆ ప్రాంతం ప్రక్కనే ఉన్నటు వంటి సజిస్తాన్‌పై ఇస్లాం పతాకమును ఎగరవేశారు. ఆ తరువాత ముసల్మానులు ఈ ఉపఖండపు ఆయా ప్రాంతాలలో జీవించసాగారు. వాటినే తమ దేశాలుగా ఏర్పర్చుకున్నారు.

హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలంలో ఉద్భవించునట్టి అలజడులను గూర్చి ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగానే భవిష్యవాణి చేశారు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెల్పినారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఓ ఉస్మాన్! అల్లాహ్ తాలా నీకు ఒక చొక్కాను తొడిగించును. కాని ప్రజలు నీ నుండి ఆ చోక్కాను విప్పించుటకు  ప్రయత్నించెదరు.  వీరు ప్రయత్నిస్తున్నారు కదా అని నీవు ఆ చోక్కాను విప్పకూడదు.

హజ్రత్ కఅబ్ బిన్ అజ్రా ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అలజడిని గూర్చి తెల్పినారు. అది కూడ సమీపంలోనే ఉన్నదని తెలిపారు. హుజూర్ (స) తెల్పుచున్న సమయంలో ఒక వ్యక్తి  అక్కడి నుండి వెళుృచున్నాడు. ఆ వ్యక్తి తల కనబడకుండా చుట్టుకున్నాడు, శరీరంపై ఒక దుప్పటిని కప్పుకున్నాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యక్తిని చూపిస్తూ  అలజడులు ఉద్భవించిన ఆకాలంలో ఇతడు సన్మార్గములో నడుచును అని అన్నారు. కథకుడు ఇలా అన్నాడు: నేను వెంటనే దూకుతూ ఆ వ్యక్తిని పట్టుకొని చూడగా వారు ఉస్మాన్‌గారు. వారిని నేను  రెండు చేతులతో పట్టుకున్నాను. ఆ తరువాత నేను రసూలుల్లాహ్ సల్లాహు అలైహి వసల్లం ను చూస్తూ ఆ వ్యక్తి ఇతడేనా? అని అడిగి తెలుసుకోగా, హుజూర్ (స) అవును, ఇతడే ఆ వ్యక్తి అని అన్నారు.  హజ్రత్ ఆయిషా రజి మరల  ఇలా తెల్పినారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనారోగ్య సమయంలో ఈ విధముగా అన్నారు. నా చుట్టు ప్రక్కల కొందరు అనుచరులు ఉన్నచో బాగుటుంది అని ఆలోచిస్తున్నాను. అందుకు అనుచరులు ఓ దైవ ప్రవక్త! మేము వెళ్ళి అబూబకర్‌ను పిలుచుకొని రావలెనా? అని అనుమతి కోరగా అందుకు హుజూర్ (స) మౌనంగా ఉన్నారు. అప్పుడు మేము  ఓ దైవ ప్రవక్త! మీరు అనుమతి ఇచ్చినచో మేము ఉమర్‌ను పిలుచుకొని రావలెనా? అని అడుగగా, అందుకు కూడ హుజూర్ (స) మౌనంగానే ఉన్నారు. ఆ తరువాత మేము హజ్రత్ ఉస్మాన్ పిలుచుకొని వచ్చుటకు అనుమతి ఇవ్వండి అని విన్నవించుకోగా, అందుకు హుజూర్ (స) అవును అని అనుమతినిచ్చారు. ఉస్మాన్ వచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఒంటరిగా మాట్లాడారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో సంభాషించుచుండగా ఉస్మాన్ ముఖం రంగులు మారసాగాయి. ఖైస్ ఇలా అన్నారు. హజ్రత్ ఉస్మాన్  స్వతంత్ర బానిస అబూ సుహెలా నాతో ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ రజి యౌముద్దార్ రోజున ఇలా తెల్పినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఒక విషయాన్ని తెలిపారు. నేను దానిని ఆచరించదలుచుకున్నాను. కావున అనా సాబిర్ అలైహి. అనగా నేను ఆ విషయంపై పటిష్టముగా నిలబడుతాను. యౌముద్దార్ అనగా దాంబికులు  హజ్రత్ ఉస్మాన్ రజి ఇంటిని ముట్టడి చేసి, వారిని అమరుడిని చేసిన రోజు.

హజ్రత్ ఉస్మాన్ రజిఖిలాఫత్  కాలంలో చెలరేగిన అల్లరులు మరియు వాటికి గల కారణాలను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఎంతో వివరముగా ఇలా తెల్పినారు.  హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ అలీలు ఇరువురు మహాత్ములు,  ఇస్లాం యొక్క మొదటి సమర్పితులు. వారి మిత్రులు కూడ ఇస్లాం కోసం శ్రేష్టమైన ఫలములు. వారి న్యాసం, వారి ధార్మికతపై ఆరోపణలు చేయడం వాస్తవానికి ఇస్లాంలో లోపాలు ఉన్నాయనే సంకేతాలు చూచిస్తుంటాయి. స్వచ్ఛమైన మనస్సుతో ఏ ముసల్మానుడు ఈ విషయంను గూర్చి ఆలోచించినను వారి వ్యక్తిత్వాలు అన్ని రకాల లోటుపాట్ల నుండి పూర్తిగా దూరముగా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది నిరాధారమైన విషయమ కాదు. కన్నులను తెరిచి చూడునటువంటి వ్యక్తుల కోసం చరిత్ర పుటలు సాక్ష్యనిస్తుంటాయి. నేను  చేసిన అన్వేషణల ఆధారముగా తెలియునదేమనగా, ఆ మహాత్ములను గూర్చి చేయు ఆరోపణలన్నియు ఇస్లాం శత్రువుల కల్పితాలు మాత్రమే.  అల్లరులు ఎక్కడి నుండి ప్రారంభమైనాయి?. హజ్రత్ ఉస్మాన్ రజి కొన్ని దురాచారాలకు శ్రీకారం చుట్టారని కొందరు ఆరోపణలు చేస్తుంటారు. వాటి వలన ముసల్మానులు ఉద్రేకానికి గురైనారు. మరి కొందరు మాత్రం హజ్రత్ అలీ ఖిలాఫత్ కొరకు రహస్య కార్యచరణను కొనసాగించారని ఆరోపణలు చేస్తుంటారు. స్వయముగా ఖలీఫా కావడం కొరకు హజ్రత్ ఉస్మాన్ రజికు వ్యతిరేకముగా వ్యతిరేకతను సృష్టించారు.  ఆ రెండు వాధనలు అర్థరహితమే.  హజ్రత్ ఉస్మాన్ మరియు హజ్రత్ అలీల పవిత్ర జీవితాలు ఇలాంటి ఆరోపణల నుండి పూర్తిగా దూరంగా ఉన్నవి. వారుఎంతో పవిత్రులు. హజ్రత్ ఉస్మాన్ రజి ప్రారంభపు ఆరు సంవత్సరాల వరకు మనకు  ఎలాంటి అల్లరులు అలజడులు కనిపించవు. పైగా ప్రజలందరు సు:ఖ సంతోషాలతో ఉండేవారని మనకు తెలుస్తుంది.  కాని ఆరు సంవత్సరాల తరువాత ఏడవ సంవత్సరం ప్రారంభమం కావడంతోనే మనకు ఒక వ్యతిరేకతతో కూడిన  ఆనవాళ్ళు కనిపిస్తుంటాయి. ఆ ఆనవాళ్ళు హజ్రత్ ఉస్మాన్‌కు వ్యతిరేకముగా కాదు. ఆ వ్యతిరేకత కేవలం కొందరు అనుచరులు లేదా కొంత మంది

గవర్నలకు సంబంధించినది. ఈ క్రమంలోనే తబ్రీలో ఈ విధముగా వ్రాసి యున్నది. ప్రజల హక్కులను హజ్రత్ ఉస్మాన్ కాపాడేవారు. కాని ప్రజలలో ప్రారంభపు కాలంలో ఇస్లాంను స్వీకరించని వారు మరియు ప్రాధాన్యతలేనివారు, పూర్వీకులు మరియు ప్రముఖ ముసల్మానుల స్థాయి గౌరవానికి సమానులు కాని వారు, సమావేశాలలో ప్రాధాన్యత లభించనివారు, రాజ్యాధికారంలో సమాన హక్కులు లేనివారు, సంపదలో సమాన హక్కు లభించని వారు కొంత కాలం తరువాత బాగా ఆలోచించుకొని తమకు అన్యాయం జరుగుతుందని భావించుకునేవారు. కాని మరోవైపు వీరు ఒకవేళ వారి భావజాలాన్ని వ్యక్త పర్చినచో ముసల్మానులు వారిని వ్యతిరేకిస్తారని కూడ భయపడేవారు. అందుకే వారు గోప్యముగా కొందరు అనుచరులపై ఆరోపణలు చేస్తూ వారిలో ఒక ఉద్రేకాన్ని పెంచేవారు. అలా వారు నెమ్మది నెమ్మదిగా ఎక్కువ సంఖ్యకు చేరుకున్నారు. చివరికి వారి సంఖ్య కూడ చాలా అధికమైనది.

ఇవన్నియే రహస్య మంతనాలకు కారణమయ్యాయి. వీటికి మూల కారణం యూదులు. ప్రాపంచిక ఆలోచనలో నిమ్నగమైన మరియు ఇస్లాం ధర్మం నుండి దూరముగా ఉన్నవారు వారిలో పాల్గొనేవారు. ఇలా అల్లరులు సృష్టించాలనే దుష్టుల సమావేశం కూఫాలో నిర్వహించబడింది. ముసల్మానులలో అలజడులు ఎలా సృష్టించాలి అనే అంశంపై చర్చలు జరిగాయి. అందులో అందరు ముక్త కంఠంతో ఈ విషయాన్ని ఏకీభవించారు. ఉస్మాన్ ఖిలాఫత్ కాలం ఉన్నంత కాలం ఎవరు కూడ వారికి వ్యతిరేకముగా తల ఎత్తలేరు. ఉస్మాన్ రజి గారి వ్యక్తిత్వం ఒక్కటే దుష్టులను వారి దుష్టత్వముల నుండి అడ్డుకోసాగింది. అందుకే వారు స్వతంత్రముగా తమ ఇష్టానుసారం వ్యవహరించడం కోసం వారిని మధ్యలో నుండి తప్పించడం కూడ చాలా ముఖ్యం. ఈ అలజడులను గూర్చి అధిక విషయాలను తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజి ఇలా అన్నారు: హజ్రత్ ఉస్మాన్ ఆయా దుష్టులను మరియు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను పిలిపించారు. అందరు ఏకమైన తరువాత వారికి అన్ని రకాల విషయాలను తెలియజేశారు. ఇద్దరు గుఢాచారులు కూడ వారికి వ్యతిరేకముగా సాక్ష్యాన్ని ఇచ్చారు. ఆ దుష్టులు ఎలాంటి దుష్టత్వములను వ్యాపింపజేయాలని ప్రయత్నిస్తున్నారో తెలుసుకొని హజ్రత్ ఉస్మాన్ కు వారు సమాచారంను అందించేవారు. అందుకు అనుచరులు ఇలాంటి వారికి మరణశిక్ష విధించాలని ఫత్వాను జారి చేశారు. వీరు దుర్మార్గులు, సంస్కరణ పేరుతో దుష్టత్వములను వ్యాపింపజేస్తున్నారు. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఒక ఇమాం ఉన్న సమయంలో ఎవరైన తమకు విధేయులు కండి అని లేదా ఇతరులకు విధేయులు కండిఅని ఆహ్వానించువారిపై దేవుని శాపం. కావున అలాంటి వారిని వారు ఎవరైనా సరే మీరు హత్య చేయండి. కాని హజ్రత్ ఉస్మాన్ రజి అనుచరుల ఫత్వాను విన్నతరువాత కాదు మనం వారిని క్షమించి వేద్దాం, వారు ధార్మిక హద్దులను మీరనంత వరకు లేదా అవిశ్వాసాన్ని ప్రకటించనంత వరకు వారి కారణాలను స్వీకరిస్తూ, వారిలో మార్పు తెచ్చుటకు ప్రయత్నించెదము, ఎవరిని కూడ వ్యతిరేకించము అని అన్నారు.

మరల ఉస్మాన్ ఇలా అన్నారు. వారు కొన్ని కారణాలను తెలిపారు. వారు ఒక ప్రయాణంలో మక్కా నగరంలో పూర్తి నమాజ్‌ను సల్పినారు. వాస్తవానికి చూసుకున్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం కసర్ నమాజ్ సలుపేవారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఈ విధముగా సమాధానం ఇచ్చారు. నేను కేవలం మనాలోనే పూర్తి నమాజ్‌ను చదువించాను. అందుకు కూడ రెండు కారణాలు ఉన్నాయి. మొదటి కారణమేమనగా నాకు ఆయాప్రాంతంలో ఆస్తులున్నాయి, పైగా నా అత్తగారు కూడ ఆ ప్రాంతీయులే. రెండవ కారణమేమనగా నలువైపుల నుండి ప్రజలు హజ్ యాత్రకు వస్తున్న విషయం నాకు తెలిసింది. వారిలో అవగాహన లేని వారు ఖలీఫా కేవలం రెండు రకాతుల నమాజ్‌నే చదువించారు అందుకే మేము కూడ ఇకపై నుండి కేవలం రెండు రకాతుల నమాజ్‌నే సల్పుతాము అని ప్రచారం చేస్తుంటారు. హజ్రత్ ఉస్మాన్ అనుచరులను ఉద్దేశించి ఈ విధముగా ప్రశ్నించారు. నేను చేసినది సరైనది కాదా? అని అడుగగా, అందుకు అనుచరులు సరైనదే అని సమాధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఈ విధముగా తెల్పినారు: నేను రక్అనే నూతన దురాచార పద్ధతినికొనసాగిస్తున్నాని నాపై ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి ఈ ఆరోపణలు అవాస్తవం. రఖ్ నా కన్న ముందు ప్రారంభించడం జరిగింది. అది కూడ హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో. నేను దానిని ధాన ధర్మాలుచేయబడును ఒంటెలకు కూడ పర్తింపజేశాను. అనగా నేను ప్రభుత్వ కంచెలను విశృత పరిచాను. అది కాకుండా రఖ్ ద్వారా భూమికి చేయబడుచున్న ఖర్చు ఒక వ్యక్తికోసం కాదు. అది ప్రభుత్వ భూమి. దాని ద్వారా నాకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఇది సరియైనదా? కాదా? అని ప్రశ్నించగా, అందుకు అనుచరులు అవును మీరు సత్యాన్నే పలికారు అని అన్నారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఇలా అన్నారు: నేను నవయువకులనే పదవి దారులుగా నియమిస్తున్నాని కూడ నాపై వీరు ఆరోపణలు చేస్తున్నారు. నిజానికి నేను సద్గుణములు కల్గిన, సత్కార్య లక్షణములు గలవారినే పదవి దారులుగా నియమిస్తున్నాను. నా కంటే పూర్వంను చూసినచో వారు నేను నియమించిన పదవిదారుల కంటే ఇంకా తక్కువ వయస్సు ఉన్న యువకులను అధికారులగా నియమించేవారు. ఇప్పుడు నాపై ఆరోపణలు చేస్తున్నట్లుగానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సైన్యాధ్యక్షుడిగా ఉసామా బిన్ జైద్‌ను

నియమించినప్పుడు ఆరోపణలు చేశారు. ఇది వాస్తవం కాదా? అని అడుగగా అందుకు అనుచరులు అవును నిజమే అని సమధానం ఇచ్చారు. మరల హజ్రత్ ఉస్మాన్ ఇలా అన్నారు. వీరు ప్రజల ముందు లోపాలను ఎత్తి చూపుతారు కాని , వాస్తవాలను గూర్చి పూర్తిగా వివరించి చెప్పరు. మొత్తానికి హజ్రత్ ఉస్మాన్ వారి ఒక్కొక్క ఆరోపణను చర్చిస్తూ అందుకు సమాధానం ఇచ్చారు.

ఫలితముగా అనుచరులు అట్టి దుష్టులను హతమార్చవలెనని పదే పదే ఫత్వాలు జారి చేసేవారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి వారి తీర్పును అమలు పర్చలేదు. వారిని క్షమించి వదిలి వేశారు. దీని ద్వారా దుష్టులు ఏ విధముగా ప్రజలను మోసం, ధగా చేసేవారో కూడ మనకు అర్థమవుతుంది. నేటి కాలంలో ఉన్నట్లుగా ఆ కాలంలో ఎలాంటి ప్రెస్‌లు గాని, వేగంగా ప్రయాణించే సాధనాలు గాని లేకుండెను. అయినా కూడ ప్రజలు మోసం చేయుటకు వీరు ఎలాంటి సులువైన మార్గాలను ఎంచుకున్నారో చూడండి. నిజానికి చూసినచో అలజడులు సృష్టించుటకు వారి వద్ద ఎలాంటి ధర్మబద్ధమైన కారణం లేకుండెను. వారు నిజాయితిపై లేకుండెను. వారు నిజాయితి పరులు అంతకన్న కాదు. వారి వ్యావహారి శైలి అంతయు అబద్ధం, మోసంపైనే ఆధారపడి యున్నాయి. కేవలం హజ్రత్ ఉస్మాన్ క్షమించడం వలన వారు ప్రాణాలతో ఉన్నారు. లేనిచో ముసల్మానులు వారిని ముక్కలు ముక్కలు చేసేవారు. అలాంటి వారిని త్వరగా శిక్షించనిచో ఇస్లామీయ ప్రభుత్వం తలక్రిందులు అవుతుందని వారు భావించేవారు. కాని హజ్రత్ ఉస్మాన్ కరుణా స్వభావుడు. ఏదో విధముగా వారికి సన్మార్గం లభించాలని, అవిశ్వాస స్థితిలో మరణించకూడదని ఉస్మాన్ ఆకాక్షించేవారు. హజ్రత్ ఉస్మాన్ కరుణా దాతృత్వాన్ని కూడ వారు చూశారు. అలాంటి మహాత్ముడికి ఉదాహరణ ఆ కాలంలో ప్రపంచములో మరెక్కడ లేరు అనే విషయాన్ని వారి ప్రణాలే సాక్ష్యమిస్తున్నాయి. అంతగా కరుణించేవారు. కావున వారు తమ తప్పులను తెలుసుకొని ప్రాశ్చాత్తాపం చెందుతూ సిగ్గుతో తమ పొరపాట్లను సరి చేసుకుంటూ తమ దుష్టత్వముల నుండి దూరం ఉండుటకు బదులుగా వారి హృదయాలలో ఈర్ష్య రాగ ద్వేషాలు ఇంకా అధికము కాసాగాయి. అంతేగాకుండా వారు నిస్సహాయులైనను, అవమానిచబడినను, హజ్రత్ ఉస్మాన్ కనికరమును తమ అద్భుత పన్నాగముగా భావిస్తు, ఇక ముందు తమ మిగిలిన కార్యక్రమమును పూర్తి చేయాలనే సంకల్పంతో ఆస్థానం నుండి బయటికి వచ్చారు. హుజూర్ అన్వర్ మరల ఇలా తెలిపారు: ఈ పరంపర కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్ తరువాత జుమాలో ప్రస్తావించెదను.

జుమా చివరిలో హుజూర్ అన్వర్ అమరుడు గౌ॥అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ బషీర్ అహ్మద్, గౌ॥ అక్బర్ అలీ దైవ ఖైధీ గారు, గౌ॥ ఖాలిద్ మహ్మూదుల్ హసన్ భట్టి, గౌ॥ ముబారక్ అహ్మద్ తాహిర్ గారు, ముషీరే ఖానూనీ సదర్ అంజుమన్ అహ్మదియ్య రబ్వాల ప్రస్తావనను కొనసాగిస్తూ, వారి విశిష్టతలను గూర్చి తెలియజేశారు. వారి మన్ననల కొరకు దుఆలు చేశారు, జుమా నమాజ్ తరువాత వారి పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించారు.

**అల్ హందులిల్లాహి నహ్మదుహు వనస్తఈనుహు వనస్తఘ్ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |